@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625


# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | బుధవారం 20, మార్చి 2024 | పేజీలు: 04


## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి కార్యాలయం..



**న్యూఢిల్లీ/హైదరాబాద్, నేటి ఫోకస్ న్యూస్-మార్చి 19:**

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా** సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ గవర్నర్ పదవికి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి డాక్టర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేసిన రాజీనామాను ఆమోదిం చారు. ఆమె స్థానంలో మరొకరిని నియమించే వరకూ తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించాలని జారండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో బుధవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో రాధాకృష్ణన్ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపడతారు. వెరసి, తెలం గాణకు వరుసగా మూడోసారి కూడా తమిళనాడుకు చెందిన వ్యక్తే మిగతా 2లో..



## కంటోన్మెంట్ బరిలో అద్దంకి దయాకర్?

### ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్‌కి సేవలందించిన అద్దంకి..
### సీఎం రేవంత్‌కి అత్యంత సన్నిహితుడిగా దయాకర్..

- కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయుడుగా అద్దంకి
- అద్దంకి గెలిస్తే మంత్రి అయ్యే అవకాశం ఉందంటున్న రాజకీయ విశ్లేషకులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బరిలో అద్దంకి దయాకర్ కు కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీలో దళితులలో అతి ముఖ్యమైన నేతగా అద్దంకి దయాకర్ అనేది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అద్దంకి దయాకర్ ను మంగళవారం నాడు ఢిల్లీకి పిలిపించుకొని కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ కన్ఫర్మ్ అయినట్లు అద్దంకి దయాకర్ అనుచరులు ఫోకస్ న్యూస్‌కు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ అయిన అద్దంకి దయాకర్‌కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే మిగతా 2లో..

## రోడ్డేసి.. గులకరాళ్లు పోసేసి..

- ఆ రోడ్డు వెంట వెళ్తా.. వేగం మించితే ప్రమాదమే..
- సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువు..

వివరాలు 02లో..





## పార్టీ మారడం లేదు.. వదంతులు నమ్మొద్దు

- ప్రణీత్ రావుతో నాకు సంబంధం లేదు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 19:**

తాను పార్టీ మారడం లేదని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. తాను బిజెపి లో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టి పారేశారు. నా పైన కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు హనుమకొండ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కేసీఆర్ సారధ్యంలో మిగతా 2లో..

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

- తనిఖీల్లో పాల్గొన్న రెవెన్యూ అధికారి రమాదేవి
- అక్రమార్కులతో చేతులు కలిపిన అధికారి వ్యవహార శైలిపై తాసిల్దార్ నిర్లక్ష్యం
- అక్రమాలకు అండగా తాసిల్దార్ కార్యాలయం?

2




## గాంధీ ఆస్పత్రిలో వసతుల్లేవ్?

- రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కుటుంబ సభ్యుల రోదన..
- వైద్య శాఖ మంత్రి దామోదర, గాంధీ హాస్పిటల్‌పై ప్రత్యేక చొరవ తీసుకోవాలి..

**ఫోకస్ న్యూస్, హైదరాబాద్/సికింద్రాబాద్:**

ఎన్నో దశాబ్దాలుగా ప్రజలకు వైద్య సదుపాయాలు అందిస్తున్న సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్, నేడు వసతులు సరిగా లేక రోగులు తల్లడిపోతున్నారు. సామాన్య ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక, గాంధీ హాస్పిటల్ లో చెరి తమ ప్రాణాలను కాపాడుకొని తిరుగు ప్రయాణం చేసేవారు. పేద ప్రజలకు గాంధీ హాస్పిటల్ ఒక దేవాలయం లాంటిది. కానీ ఇప్పుడు పేద ప్రజల గాంధీ హాస్పిటల్ ఒక మిగతా 2లో..




## మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ పదవికి రాజీనామా

- అదే దారిలో వైస్ చైర్మన్ కూడా రాజీనామా
- అధిష్టానం ఆదేశాలతో రాజీనామాను కమిషనర్‌కు సమర్పించిన చైర్మన్, వైస్ చైర్మన్

వివరాలు 02లో..

నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
బుధవారం 20, మార్చి 2024

## కంటోన్మెంట్ బరిలో అద్దంకి దయాకర్?

(మొదటి పేజీ తరువాయి..)

ఖచ్చితంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, అద్దంకి గెలిస్తే ఖచ్చితంగా మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు తెలిపారు. అద్దంకి దయాకర్ కు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే, వెన్నెల గద్దర్, శ్రీ గణేష్ లకు నామినేటెడ్ పదవులు పక్క అంటూ కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్

(మొదటి పేజీ తరువాయి..)

గవర్నర్‌గా రావడం విశేషం. తెలంగాణ తొలి గవర్నర్‌గా నరసింహన్ కొనసాగగా.. ఆ తర్వాత అదే రాష్ట్రానికి చెందిన తమిళిసై వ్యవహరించిన విషయం తెలిసిందే. నిజానికి, తమిళిసై రాజీనామా తర్వాత తెలంగాణకు కొత్త గవర్నర్‌ను నియమించాల్సి ఉంది. కానీ, లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జార్ఖండ్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలు ముగిసే వరకూ ఆయనే గవర్నర్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఇక, ఇప్పటి వరకు కొనసాగిన తమిళిసై గతంలో తమిళనాడు బీజేపీ శాఖ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాధాకృష్ణన్ కూడా అదే నేపథ్యం నుంచి వచ్చారు. బాల్యం నుంచే ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన రాధాకృష్ణన్.. గతంలో తమిళనాడు బీజేపీ శాఖ అధ్యక్షుడిగా పని చేశారు. తమిళనాట పార్టీ బలోపేతానికి ప్రయత్నించారు. కమ్యూనిస్టుల అడ్డాగా పేరుగాంచిన కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి 1998లో తొలిసారిగా విజయం సాధించారు. మరుసటి ఏడాదే మళ్లీ జరిగిన 1999 ఎన్నికల్లోనూ రెండోసారి విజయబావుటా ఎగరేశారు. 2014లో అన్నాడీఎంకే అభ్యర్థి, 2019లో సీపీఎం అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటీవలి వరకూ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, కొంతకాలంపాటు కేరళ ఇన్‌చార్జిగానూ వ్యవహరించారు. కొబ్బరి, కొబ్బరి ఉత్పత్తులను ప్రోత్సహించే ఆల్ ఇండియ కాయిర్ బోర్డుకు అధ్యక్షుడిగానూ పని చేశారు. ఎన్డీఏ కూటమి నుంచి 2004లో డీఎంకే వైదొలగిన తర్వాత కూటమిలోకి అన్నాడీఎంకే రావడంలో కీలక పాత్ర పోషించారు. అప్పట్లో అన్నాడీఎంకే అధినేత్రి జయలలితతో పలుమార్లు సమావేశమై ఆమెను ఒప్పించారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఆయనను జార్ఖండ్ గవర్నర్‌గా నియమించారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీ ఆస్పత్రిలో వసతుల్లేవ్?

(మొదటి పేజీ తరువాయి..)

శాపంగా మారింది. గాంధీ హాస్పిటల్‌కు వెళ్లాలంటేనే వణికిపోతున్నారన దాంట్లో ఆశ్చర్యం లేదు. డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్య, పరిశుభ్రత లేకపోవడం, రోగులపై డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రోగుల కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ హాస్పిటల్ కు దీటుగా ఉన్న గాంధీ హాస్పిటల్ కు ప్రతి సామాన్య ప్రజలు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే, అన్ని వసతులు బాగుండాలని, రోగుల కుటుంబ సభ్యులు ఉన్నత అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

## పార్టీ మారడం లేదు.. వదంతులు నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీ కోసం ఒక సైనికుడిగా పని చేస్తాను. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బలాహీనపర్చాలని ఇలాంటి దుష్ప్రచారం నాపైన చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు చేసే దుష్ప్రచారాలని నమ్మవద్దని తెలిపారు. కాంగ్రెస్ బిజెపి తాను పార్టీ మారుతున్నట్లు ఒక రాయి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా తనను పార్టీ మార్పించేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి తీవ్రంగా ఒత్తిడి తెచ్చినప్పటికీ తాను లొంగిపోలేదని వివరించారు. తాను ప్రాతినిధ్యం వహించిన వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వుగా మార్చినప్పటికీ తలొగ్గలేదని, పాలకుర్తికి వెళ్లి పోటీ చేసినట్లు వివరించారు.

**ప్రణీత్ రావుతో నాకు సంబంధం లేదు**

ఫోన్ టాపింగ్ వ్యవహారంలో కీలక వ్యక్తిగా మారిన మాజీ డిఎస్పి ప్రణీత్ రావుతో తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. ఆయన ఎవరో కూడా తనకు తెలియదని వివరించారు. పర్వతగిరి ప్రణీత్రావు అత్తగారు ఊరని తెలిసిందని వారి అత్తగారు తనకు తెలుసని చెప్పారు. ఎలాంటి విచారణ చేసుకున్నా తనకు అభ్యంతరం లేదని ఎర్రబెల్లి అన్నారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ పదవికి రాజీనామా


**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్‌న్యూస్-జి.శ్రీనివాస్ యాదవ్ జగత్‌పల్లి:**


వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ తన చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని మంగళవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ ఎం. పూర్ణచందర్ కు అందజేశారు. చైర్మన్ తో పాటుగా వైస్ చైర్మన్ పదవిలో కొనసాగుతున్న వాకిటి శ్రీధర్ కూడా తన పదవికి రాజీనామా చేశారు. బిఆర్ఎస్ పార్టీ మునిసిపాలిటీని ఏలుతోంది. దీనికిగాను బిఆర్ఎస్ కు 23 మంది కౌన్సిలర్ల బలం ఉంది. ఇటీవల అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్ కౌన్సిలర్లు సంయుక్తంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారంలోపే ఈ నెల 27న అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు కలెక్టర్ వారికి నోటీసులు జారీ చేయడంతో కాంగ్రెస్ నాయకులతో కొందరు బిఆర్ఎస్ నాయకులు జతకట్టి మునిసిపల్ పదవిని దక్కించుకోవాలని చూస్తున్నారన్న ప్రచార నేపథ్యంలో అత్యధికంగా ఉన్న బిఆర్ఎస్ అసంతృప్త కౌన్సిలర్ల ఒత్తిడికి తలొగ్గి ఈనెల 28న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటు బ్యాంకు చెదరకుండా కౌన్సిలర్ల ఐక్యత కోసం ముందస్తుగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

## పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర మార్చి 19:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో వాక పవన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మంగళవారం వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు కేక్ కటింగ్ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన పవన్ కుమార్ కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు పవన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఎస్.వి.రామారావు ముజ్జి పాల్గొన్నారు.





## హ్యాట్రిక్‌తో సొంతగూటికి చేరుకున్న శ్రీ గణేష్ కళ నెరవేరునుందా?

- కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తున్న వెన్నెల గద్దర్‌కు ఏ పదవి వరించనుందో
- కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎక్కువ జనాభా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి అవకాశం దచ్చేనా ?
- మాదిగలకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వకపోతే మాదిగల ఓట్లు ఎటువైపు?
- ఎమ్మెల్యేను డిక్లేర్ చేస్తే సత్తా మాదిగ సామాజిక వర్గానికి ఉంది: మాదిగ సంఘాల నేతలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**



కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక రసవత్తరంగా జరగనుందని, గత మూడు రోజుల క్రితమే ఫోకస్ న్యూస్ లో వార్త ప్రచురించడం జరిగింది. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ నుండి గత ఎన్నికలలో ఎమ్మెల్యే గా పోటి చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయిన శ్రీ గణేష్ తిరిగి సొంతగూటికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిజెపి కి బిగ్ షాట్ ఎదురయింది. మంగళవారం నాడు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో, మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుల ఆధ్వర్యంలో, మహేష్ కుమార్ గౌడ్, శ్రీ గణేష్ కు పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన వెన్నెల గద్దర్ కు టికెట్ వస్తుందా లేక, శ్రీ గణేష్ కు టికెట్ వస్తుందా ? అని కంటోన్మెంట్ నియోజకవర్గంలో చర్చ మొదలైంది. ఒకపక్క మాదిగలకు ప్రధాన పార్టీలు అవకాశం ఇవ్వాలని మాదిగ సంఘాల నేతలు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నప్పటికీ, శ్రీ గణేష్ పార్టీ మార్పు ఎంతవరకు పనిచేస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. హ్యాట్రిక్ తో సొంతగూటికి చేరుకున్న శ్రీ గణేష్ కళ నెరవేరునుందా ? . లేక మైనంపల్లి సహకారంతో కార్పొరేషన్ చైర్మన్ పదవైన వస్తుందా లేదా అనేది నియోజకవర్గ వ్యాప్తంగా చర్చనీయంగా మారింది. పార్టీని కాపాడుకుంటూ ముందుకు వస్తున్న వెన్నెల గద్దర్ కు కార్పొరేషన్ పదవి అయినా దక్కుతుందా లేదా అని కాంగ్రెస్ నేతలు, వెన్నెల అభిమానులు అయోమయంలో ఉన్నారు. ఏది ఏమైనా కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 12 సంవత్సరాల సర్వీస్ ను త్యాగం చేసిన ఆరేపల్లి పరశురామ్ కు బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం రావడానికి లైన్ క్లియర్ అయినట్లు పరశురామ్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజులలో వివిధ పార్టీలలో చేర్పులు మార్పులు మరోసారి జరుగుతాయని, మాదిగ జాతి ప్రభావం ఈ ఉప ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషిస్తుందని నియోజకవర్గ విశ్లేషకులు అంటున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత





**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్-బోనకల్లు మార్చి 19:**

మండల పరిధిలోని కలకోట ఇసుక రేవు నుంచి ప్రతిరోజూ ట్రాక్టర్ల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా ఒక్కో ట్రాక్టర్ ఒక కూపన్ పై పలు మార్లు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. రాయన్నపేట గ్రామానికీ చెందిన ఓ వ్యక్తి,కలకోట గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం గిర్దవర్ రమాదేవి తమ సిబ్బందితో కలిసి తనిఖీ చేయగా కూపన్లు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ లను స్వాధీనం చేసుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించడం జరిగింది.

**అక్రమార్కులకు అండగా తహసిల్దార్ కార్యాలయం..?**

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారికి తాసిల్దార్ కార్యాలయంలో కొంతమంది సిబ్బంది అండదండలు పుష్కలంగా ఉన్నట్లు మండలంలో జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక్కో కూపన్ కు 500 రూపాయలు చొప్పున తీసుకుంటూ అక్రమ ఇసుక రవాణాకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇంత జరుగుతున్నా తాసిల్దార్ మాత్రం ఆ అధికారి యొక్క వ్యవహార శైలిపై అంటి ముట్టినట్లుగా వివరించడం వెనుక ఆంతర్యం ఏమై ఉంటుందో అని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**తాహాసిల్దార్ వివరణ..:** అనుమతుల లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసిన విషయంపై తహశీల్దర్ అనిశెట్టి పున్నం చందర్ నీవివరణకోరగా స్వాధీనం చేసుకున్న మూడు ట్రాక్టర్లో రెండిటికీ పదివేలు,ఒకదానికి ఐదు వేల రూపాయలను జరిమాన విధించినట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వాహానాలకు ఇన్సూరెన్స్,డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి వారిపై పోలీసు అధికారులతో సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రోడ్డేసి.. గులకరాళ్లు పోసేసి..





**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, మార్చి 19:**

కోట్ల రూపాయల వ్యయంతో దిండి చింతపల్లి నుండి వంగూరు మండలం వరకు నూతన రోడ్డు పనులు చేపట్టారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల మండలం డిండి చింతపల్లి గ్రామం నుండి వంగూరు మండలం కేంద్రం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. రోడ్డు సైడ్ మార్గం వెంట సంబంధిత బడా కాంట్రాక్టర్ గులకరాళ్లు పోసి వాహనదారులకు ముప్పు తిప్పలు పెడుతున్నరని వాహనదారులు వాపోతున్నారు. ప్రధాన రహదారి మార్గం వెంట దాదాపు 6 కిలోమీటర్ల మేర మూలల మార్గం దగ్గర చిన్నచిన్న గురుకరాళ్ళు రోడ్డు పైన ఉండడం పట్ల వాహనదారులకు చుక్కలు కనపడుతున్నాయి. వేగం మించితే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని వాహన దారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం లోపం వల్ల ఇలాంటి సంఘటనలు నియోజకవర్గంలోని పునరావృతం అవుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేకుండా కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి తూతూ మంత్రంగా పనులు ప్రారంభిస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు నూతన రోడ్ల పర్యవేక్షణ చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు అండగా ఉన్న బిజెపికే మా మద్దతు: కూరపాటి సునీల్ మాదిగ

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు మార్చి 19:**

బోనకల్ మండల కేంద్రంలో మంద అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి ముఖ్య నాయకులు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ సోమవారం నాడు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద అశోక్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మన లక్ష్యం ఏబిసిడి వర్గీకరణ ఆ లక్ష్యం కోసం ఎన్ని అడ్డంకులు అయినా అధిగమించాలని ఎన్ని ఆటుపోట్లున్న ఎదుర్కోవాలని ఏబిసిడి చివరి దశలో ఉన్నది కనుక ప్రతి మాదిగ బిడ్డ కృష్ణ మాదిగ తీసుకున్న ఆలోచన విధానానికి అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు తాటికొండ వెంకటరత్న మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ,ఎంఎస్పీ జిల్లా నాయకులు తోటపల్లి చిన్న సైదులు, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు కంచర్ల ప్రభాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గార్లపాటి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పీ గౌరవాధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మర్రి కంటి గంగాధర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధియే నా లక్ష్యం

- నియోజకవర్గ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తా
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, కాప్రా:**

నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు ఈరోజు కాప్రా డివిజన్ పరిధిలో కృపా విలాస్ మరియు చంద్రపురి కాలనీ ఎక్స్ టెన్షన్ లలో స్థానిక ప్రజలతో కలిసి పర్యటన చేశారు ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారిని శాలువా తో ఘనంగా సత్కరించి వారి సమస్యలను వివరించారు ముఖ్యంగా కాలనీలలో సమస్యలు మంచినీరు సీసీ రోడ్స్ డ్రైనేజీ మ్యాన్ హెూల్స్ మరియు మిగతా సమస్యలను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు సకాలంలో పూర్తయ్యేలా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బైరి నవీన్ గౌడ్ కృపా విలాస్ కాలనీ అధ్యక్షుడు మధుకర్ నాయుడు, సంతోష్ ,దామోదర్ మాధవరెడ్డి, భద్రయ్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘానికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలి

### పలువురు మంత్రులకు వినతిపత్రం అందించిన ఆ సంఘ నాయకులు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు మార్చి 19:**



బోనకల్ ఇటీవల ప్రభుత్వం 16 కుల సంఘాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రి.నెంబర్ 329/2021 రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి ఆధ్వర్యంలో మంగళవారం సంఘ నాయకులు హైదరా బాదులో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు వినతి పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వడ్ల హన్మాండ్లు మాట్లాడుతూ 2009లోనే విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ కార్పొరేషన్ కు జి.ఓ ఇవ్వడం జరిగిందని,కానీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయక పోవటం వలన విశ్వబ్రాహ్మణులకు ఎలాంటి లాభం చేకూరలేదని, నేడు ప్రభుత్వం ఏర్పాటుచేసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేసి విశ్వబ్రాహ్మ ణులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది విశ్వబ్రాహ్మ ణులు ఉన్నారని అందులో సగం మంది చేతివృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారని, నేడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో చేతి వృత్తులు చేసేవారికి సరైన జీవనోపాధి దొరక్క పూట గడవడం కూడా కష్టంగా మారిందని అలాంటి చేతివృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి పూర్ణ చారి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అంబారుపేట భార్గవి, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవర కొండ రమాదేవి,ఖమ్మం జిల్లా పురోహితులు,జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెకంటి సైదాచారి, జిల్లా మహిళ అధ్యక్షురాలు అబ్బరపుడి నాగమణి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ భారతి,జ్యోతి,ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా ఉపాధ్యక్షులు పంతంగి శ్రీనివాసచారి, బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ విషజ్ఞ చారి, బోనకల్ మండల నాయకులు బంగారు అప్పలాచారి, చిట్టినోజు సతీష్ చారి, రావుట్ల లక్ష్మణా చారి, చింతకాని మండల అధ్యక్షులు గంటల వెంకటాచారి ,కార్యదర్శి తోగోటి కోటా చారి,చింతకాని అధ్యక్షుడు గంటల అంజా చారి, ముత్యాల కృష్ణమాచారి పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన, ప్రీస్కూల్ శిక్షణ

**నేటి ఫోకస్ న్యూస్ మార్చి 19 పెద్దవంగర:** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో మంగళ వారం వడ్డెకొత్తపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించగా కార్యక్రమంలో ప్రీస్కూల్ యాక్టివిటీస్ తో పాటు పోషకాహారంపైన పూర్తిగా అక్కడి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత తెలియజేసింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పోషకాహారం పాత్ర చిన్నపిల్లల్లో చాలా ముఖ్యమైనదని, పోషకా ఆహారము లోపంతో బాధపడుతున్న బాల బాలికలకు,గర్భిణీ మహిళలకు,బాలింతలకు, గుర్తించి వారికి సరైన సమయంలో పోషకాహారాన్ని అందించాలని,అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సరైన పోషక విలువలున్న ఆహారము అంతేకాకుండా సరైన జ్ఞానము కలిగించాలని ప్రీస్కూల్ యాక్టివిటీ ద్వారా మరింత అవగాహన కల్పించడం జరుగుతుందని కవిత అక్కడ తెలియజేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ హైమావతి హాజరు కాగా వడ్డెకొత్తపెల్లి హెల్త్ సబ్ సెంటర్ డాక్టర్ రాజ్ కుమార్,గ్రామపంచాయతీ కార్యదర్శి మురళి,పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ అశోక్ ,ఏఎన్ఎం ,గ్రామంలోని ప్రజలు, ప్రీస్కూల్ పిల్లలు గర్భవతులు, బాలింతలు, అంగన్వాడీ టీచర్లు సుకన్య అరుణ ,మంజుల ,రేణుక , సునీత, అండా లు, సరళ, నీలవేణి ఝాన్సీ , స్వ రూప, ఆశా కార్యకర్తలు, ఐకెపి సభ్యులు, అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

